నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# మెదక్

గురువారం 23 నవంబర్ 2023 | MEDAK | పేజీలు : 12
THURSDAY, NOVEMBER 23, 2023 | | PAGES




నార్సింగి ప్రచారంలో మాట్లాడుతున్న మంత్రి హరీశ్‌రావు, పక్కన దుబ్బాక బీఆర్‌ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డి

# మోసపోతే.. గోసపడతం

## దుబ్బాకను రెవెన్యూ డివిజన్ చేస్తం

- నార్సింగిలో అన్ని ప్రభుత్వ కార్యాలయాలు కట్టుకుందాం
- కాంగ్రెస్‌కు ఓటేస్తే కరెంట్ కష్టాలు
- దుబ్బాక బీజేపీ ఎమ్మెల్యే కోతలరాయుడు.. ఆయన చేసిందేమీ లేదు..
- కొత్త ప్రభాకర్‌రెడ్డి చావు నుంచి బయటపడ్డాడు..
- ఆయనకు ఓటేసి మనం గెలిపించాలి..
- ఓట్లంటూ మూడొద్దుల పండుగ కాదు.. ఐదేండ్ల భవిష్యత్ కావాలి
- కేసీఆర్‌తోనే తెలంగాణ సురక్షితం.. చావు నోట్లో పెట్టి రాష్ట్రం తెచ్చిండు
- కోటి కుటుంబాలకు రూ.5 లక్షల ఉచిత కేసీఆర్ బీమా
- గృహలక్ష్మి పథకంలో ఇండ్లు మంజూరు చేస్తాం
- చేగుంట రోడ్‌షోలో ఆర్థిక, వైద్యారోగ్య శాఖల మంత్రి హరీశ్‌రావు

2

దుబ్బాక నియోజకవర్గంలోని చేగుంట, నార్సింగ్‌ను అన్నిరంగాల్లో అభివృద్ధి చేసుకుందామని, దుబ్బాకలో రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేసుకుందామని ఆర్థిక, వైద్యారోగ్య శాఖల మంత్రి హరీశ్‌రావు అన్నారు. బుధవారం నార్సింగి మండల కేంద్రంలో దుబ్బాక బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డితో కలిసి రోడ్డుషోలో పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్‌కు ఓటేస్తే కరెంట్ కష్టాలు తప్పవన్నారు. మాయమాటలు చెప్పి దుబ్బాక ఉప ఎన్నికల్లో గెలిచిన ఎమ్మెల్యే రఘునందన్‌రావు ప్రజలకు చేసిందేమీలేదని, ఆయన వట్టి కోతల రాయుడని విమర్శించారు. కాంగ్రెస్ హయాంలో విద్యుత్ కోసం అరిగోస పడ్డామని గుర్తుచేశారు. ఓట్లంటే మూడొద్దుల పండుగ కాదని, ఐదేండ్ల మన భవిష్యత్‌ను నిర్ణయిస్తాయన్నారు. ప్రాణాపాయం నుంచి బయటపడిన కొత్త ప్రభాకర్‌రెడ్డి ప్రతి ఒక్కరూ అండగా నిలిచి ఆయనను గెలిపించాలని మంత్రి విజ్ఞప్తి చేశారు.

*- చేగుంట, నవంబర్ 22*



కొల్చారం మండలం ఎనగండ్లలో నిర్వహించిన ప్రచారంలో మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ అభ్యర్థి సునీతాలక్ష్మారెడ్డి

# గులాబీ జెండా నిరుపేదలకు అండ

## బీఆర్‌ఎస్‌తో పేదల జీవితాల్లో వెలుగులు

8

- కేసీఆర్ పథకాలు దేశానికే ఆదర్శం
- ప్రతి కుటుంబానికీ సంక్షేమ పథకాలు అందించాం
- అధికారంలోకి వచ్చాక అసైన్డ్ భూములకు పట్టాలిస్తాం..
- ఎన్నికల ప్రచారంలో బీఆర్‌ఎస్ అభ్యర్థి సునీతారెడ్డి

పేదల జీవితాల్లో బీఆర్‌ఎస్ పార్టీ వెలుగులు నింపిందని, సీఎం కేసీఆర్ అమలుచేస్తున్న పథకాలు దేశానికే ఆదర్శంగా ఉన్నాయని నర్సాపూర్ బీఆర్‌ఎస్ అభ్యర్థి సునీతాలక్ష్మారెడ్డి అన్నారు. బుధవారం కొల్చారం మండలంలోని దుంపలకుంట చౌరస్తా, ఎనగండ్ల, ఏటిగడ్డ మాందాపూర్, కోనాపూర్, పైతర, తుక్కాపూర్, రంగంపేట, చిన్నఘనపూర్ గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందించామన్నారు. రాష్ట్రంలో లబ్ధిపొందని కుటుంబం లేదంటే అతిశయోక్తి లేదన్నారు. కారు గుర్తుకు ఓటేసి కేసీఆర్‌ను హ్యాట్రిక్ సీఎం చేయాలని కోరారు. *- కొల్చారం, నవంబర్ 22*

# మూడు గంటల కరెంటుతో మూల కూడా తడవదు

వ్యవసాయానికి 3 గంటల కరెంటు చాలని, 24 గంటల కరెంటు వద్దని రేవంత్‌రెడ్డి మాట్లాడడం ఆయన అవగాహన రాహిత్యానికి నిదర్శనమని రైతులు మండిపడుతున్నారు. మూడు గంటల కరెంట్‌తో మూల కూడా తడవదంటున్నారు. 24 గంటల నిరంతర విద్యుత్‌తో రెండు పంటలు సంతోషంగా పండిస్తున్నామని పేర్కొన్నారు. మెదక్ జిల్లాలో గతంలో 2 లక్షల ఎకరాల్లో పంటలు సాగు చేసేవారు. ప్రస్తుతం 3.45 లక్షల ఎకరాలకు సాగు విస్తీర్ణం పెరిగింది. జిల్లాలో 1.10 లక్షల వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు ఉన్నాయి. వీటి ద్వారా లక్షలాది మంది రైతులు పొలాలకు నీళ్లు పారుతున్నాయి. రేవంత్‌రెడ్డి ప్రతిపాదించిన 10 హెచ్‌పీ మోటర్ల వాడకంపై ఆయన తెలివి ఏపాటిదో అర్థమవుతున్నదని ఎద్దేవా చేస్తున్నారు. ఇదంతా రైతులను మోసం చేయడానికే కాంగ్రెస్ నాయకులు చెబుతున్న మాయమాటలు అంటున్నారు.

*- మెదక్, నవంబర్ 22 (నమస్తే తెలంగాణ)*



మధ్య పేజీల్లో..

## కాంగ్రెస్ హయాంలో కరెంట్ కోతలే

- 10 హెచ్‌పీ మోటర్లు పెడితే బతుకులు ఆగమే..
- జిల్లాలో 1.10 లక్షల ఉచిత వ్యవసాయ కనెక్షన్లు..
- గతంలో 2 లక్షలైతే .. ఇప్పుడు 3.45 లక్షల ఎకరాల్లో సాగు



మెదక్‌లో గిరిజన సమ్మేళనంలో మాట్లాడుతున్న మెదక్ బీఆర్‌ఎస్ అభ్యర్థి పద్మాదేవేందర్‌రెడ్డి

# చుట్టపు చూపుగా వచ్చే నాయకులను నమ్మొద్దు

12

- మోసపోకండి.. ఆలోచించి ఓటేయండి
- కాంగ్రెస్‌కు ఓటేస్తే కష్టాలు కొని తెచ్చుకున్నట్లే..
- ప్రజా సంక్షేమమే బీఆర్‌ఎస్ లక్ష్యం
- మీఆశీర్వదమే నాకు కొండంత బలం
- మెదక్ బీఆర్‌ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి

కాంగ్రెస్ నాయకులు మోసపూరితమైన మాటలతో ఓట్లు వేసుకునేందుకు చూస్తున్నారని, ఆ పార్టీకి ఓటేస్తే కష్టాలు కొని తెచ్చుకున్నట్లేనని మెదక్ బీఆర్‌ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి అన్నారు. బుధవారం మెదక్ జిల్లా కేంద్రంలోని 9, 11, 26, 27వ వార్డుల్లో ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. బీఆర్‌ఎస్ పార్టీని గెలిపిస్తేనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యమవుతుందని తెలిపారు. చుట్టపు చూపుగా వచ్చే నాయకులను నమ్మవద్దని, ప్రజా సంక్షేమం, అభివృద్ధికి పాటుపడే బీఆర్‌ఎస్ పార్టీకి ఓటు వేయాలని అభ్యర్థించారు. *- మెదక్ మున్సిపాలిటీ, నవంబర్ 22*